క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



కారెంపూడి: స్థానిక గాంధీ బొమ్మ సెంటర్‌లో కారెంపూడి వాసవి సేవాదళ్ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం సోమవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చలివేంద్రం ప్రారంభం సందర్భంగా మజ్జిగను పంపిణీ చేశారు. గ్రామ ఉప సర్పంచ్ సూరె అంకారావు, వెలుగూరి శేషారావు, సూరె ఆంజనేయులు, వెలుగూరి శ్రీనివాసరావు, కొలిశెట్టి మల్లిఖార్జునరావు, గర్రె రామారావు, ముచ్చర్ల రామకోటేశ్వరరావు, భవిరిశెట్టి రామారావు ఆతుకూరి కృష్ణారావు, గుండా వెంకట ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా వైఎస్సార్ క్రాంతి పథకం సీసీ యూనియన్ అధ్యక్షుడిగా నాగరాజు



పిడుగురాళ్లరూరల్: పల్నాడు జిల్లా వైఎస్సార్ కాంత్రి పథం కమ్యూనిటీ కో ఆర్డినేటర్ యూనియన్ అధ్యక్షుడిగా కొమ్ము నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని ఎంఎస్ కార్యాలయంలో సోమవరం జిల్లా సీసీలు పాల్గొన్నారు. అధ్యక్షుడిగా కొమ్ము నాగరాజును, ఉపాధ్యక్షుడిగా ఎస్. ఏసుదాసు, కార్యదర్శి నాగమల్లేశ్వరరావు, కో శాధికారిగా వీరకుమారి, సంయుక్త కార్యదర్శిగా షేక్ బాజిని ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన నాగరాజు మాట్లాడుతూ సీసీలకు ఏ సమస్య వచ్చినా ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షుడు శ్రీనివాసరావు, సలహాదారులు ఎం. అమర్, కోటేశ్వరరావు, కె. ప్రభావతి, సీతరామయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

పిడుగురాళ్ల: పరీక్షలు రాసే విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందని పల్నాడు జిల్లా ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు కోటా సాయి కుమార్ అన్నారు. పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి హైస్కూల్ వద్ద 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు చింతలపూడి చారిట్రబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్ష సమయంలో ఎలాంటి చెడు తినుబండారులు తినరాదని, వేసవి సమీపిస్తుండడంతో మజ్జిగ ప్యాకెట్లు వంటివి తాగడం ఎంతో మంచిదని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో పల్నాడు హాస్పటల్ డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్, చారిట్రబుల్ ట్రస్టు సభ్యులు నరేంద్ర తదితరులు ఉన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన తహసీల్దార్




మాచర్ల: పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని తహసీల్దార్ జి రమేష్ కుమార్ ప్రారంభించారు. సోమవారం చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ వివిద సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజలకు మేలు చేస్తున్న రామకృష్ణ సేవా సమితి ని అభినందించారు. ఈ సందర్భంగా సభ్యులు ఆర్టీసి వెంకటేశ్వరరెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

హెచ్‌సీఎల్‌లో ఉద్యోగాలకు విద్యార్థుల ఎంపిక

దాచేపల్లి : నారాయణపురంలోని నోబుల్ సాయి జూనియర్ కళాశాల విద్యార్థులు హెచ్‌సీఎల్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు ఎంపికైయ్యారని డైరెక్టర్ కొప్పుల శ్రీనివాసరావు, ఏట పయ్యావుల శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుకున్న దానం స్రవంతి, వల్లంబొట్ల తరుణశ్రీ, గోలి లావణ్య, ముశ్యం శరణ్య, తండా రిహానాలు ఎంపికయ్యారని వారు వెల్లడించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



దుర్గి: మండల పరిధిలోని కోలగుట్ల శివారులో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి గాయపడ్డాడు. పిడుగురాళ్ళ పట్టణానికి చెందిన షేక్ ఖాదర్‌భాషా శిరిగిరిపాడుకు బైక్ పై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొనడంతో కింద పడిపోయాడు. కాలుకు గాయం కావడంతో క్షతగాత్రుని మాచర్ల ప్రభుత్వాసుపత్రికి 108 సిబ్బంది రాజారావు, రామాంజనేయులు తరలించారు. ఢీ కొట్టిన ఆటోను వదిలి డ్రైవర్ పరారయ్యాడు.

వైఎస్సార్ సీపీతోనే అన్ని వర్గాలకు న్యాయం

మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు



సర్పంచ్ ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రి కారుమూరి, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

దుర్గి: రాష్ట్ర ప్రజలు సీఎం వైఎస్ జగన్ పరిపాలన పట్ల పూర్తి విశ్వాసంగా ఉన్నారని, ఎన్నికలు ఎప్పు డొచ్చినా ఫ్యాన్ బటన్ నొక్కడానికి సిద్ధంగా ఉన్నారని పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం రాత్రి అడిగొప్పల సర్పంచ్ ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రి కారుమూరి మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న సీఎం వైఎస్ జగన్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారన్నారు. గత మూడు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ప్రతిపక్షాలు డీలాపడ్డాయన్నారు. ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నియోజక వర్గం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. సామాజిక న్యాయాన్ని అమలు పరుస్తూ నియోజక వర్గ ప్రజల మన్ననలు పొందడం హర్షణీయమని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ పీఆర్కే మాట్లాడుతూ పార్టీ కోసం కృషి చేసిన ప్రతి నాయకులను, కార్యకర్తలను కాపాడుకుంటూ సముచిత స్థానాన్ని కల్పిస్తానని తెలిపారు. అనంతరం పంచాయతీ సెక్రెటరీ హఫీజుద్దీన్ నూతన సర్పంచ్ నలబోతుల వెంకటేశ్వర్లు, ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, మార్కెట్ యార్డు చైర్మన్ వెలిదండి గోపాల్, జెడ్పీటీసీ శెట్టిపల్లి యలమంద, ఎంపీపీ యేచూరి సాయి శంకర్, వైస్ ఎంపీపీ చల్లా శ్రీనివాసరావు, మాజీ చైర్మన్ తురక కిషోర్, నాలి రామయ్య, ఉన్నం పెద్దబ్బాయ్, కటకం చిన వెంకటయ్య, ఎంపీటీసి షేక్ హుస్సేన్, జంగా యలమంద, రాయల మదు, నాగెండ్ల లక్ష్మీనారాయణ, షేక్ నాగుల్ మీరా, కొనకంచి బాబు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, తదితరులున్నారు.

ఈద్గా స్థలం అభివృద్ధికి చర్యలు

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



మైనార్టీ విభాగం పట్టణ అధ్యక్షుడిగా షేక్ సైదాకు నియామక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కాసు

దాచేపల్లి : నగర పంచాయతీ పరిధిలోని నాయుడిబిల్డింగ్ నుంచి నడికుడి రైల్వేస్టేషన్‌కు వెళ్లే మార్గంలో ఈద్గాకు కేటాయించిన స్థలాన్ని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. ఈద్గా స్థలం అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు, నాయకులతో ఎమ్మెల్యే చర్చించారు. ఈద్గా స్థలంలో ఉన్న గుంతలను యుద్ధప్రతిపాదికన పూడ్చి వేయాలని, ఈద్గా నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే కాసు తెలిపారు.

మైనార్టీ విభాగం పట్టణ అధ్యక్షుడిగా షేక్ సైదా నియమకం...

వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం పట్టణ అధ్యక్షుడిగా 11వ వార్డుకి చెందిన షేక్ సైదా నియమితులయ్యారు. ఈ మేరకు ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సైదాకు నియమకం పత్రం అందజేశారు. పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేయాలని, ముస్లిం, మైనార్టీల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను వివరించాలని సైదాకు ఎమ్మెల్యే కాసు సూచించారు.

అభివృద్ధిపై ఎమ్మెల్యే కాసు సమీక్ష..

నగర పంచాయతీ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే కాసు నారాయణపురం ఆర్అండ్‌బీ బంగ్లాలో సమీక్ష జరిపారు. నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, మాజీ చైర్మన్ మునగా పున్నారావు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ సుభానీ, వైస్ చైర్మన్లు షేక్ ఖాదర్ భాషా, కొమెరబత్తిన విజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ మందపాటి రమేష్‌రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, నగర పంచాయతీ అధికారులతో సమీక్ష చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముగిసిన వార్డుల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు గుర్తించాలని, గుర్తించిన పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కాసు సూచించారు. పలు వార్డులో తాగునీటి కోసం బోర్లు వేయాలని కౌన్సిలర్లు కోరటంతో తక్షణమే మంజూరు చేశారు. ఎమ్మెల్యే కాసు వెంట వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కోట కృష్ణ, మాజీ కన్వీనర్ షేక్ జాకీర్‌హుస్సేన్, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్లు గొట్టిముక్కల పెదహనిమిరెడ్డి, మునగా నిమ్మయ్య, కౌన్సిలర్లు, మార్కెట్‌యార్డు డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

వైభవంగా సత్యనారాయణ స్వామి కల్యాణం

గురజాల : కన్నుల పండువగా శ్రీ రాధా దేవి సమేత సత్యనారాయణ స్వామి వారి కల్యాణ మహోత్సవం సోమవారం నిర్వహించారు. మండల పరిధిలోని చర్లగుడిపాడులో వేంచేసియున్న సత్యనారాయణ స్వామి వారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామి వారికి ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో ఉత్సవ విగ్రహాలను ఉంచి కల్యాణం నిర్వహించారు. కల్యాణ వేడుకల్లో దంపతులు పీటల్లపై కూర్చుని కల్యాణం జరిపించారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలను భ భక్తులకు అందించారు. ఈ వేడుకలు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు.

నేడు నాగుల గుడి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

పిడుగురాళ్ల: పట్టణంలోని పిల్లుట్ల రోడ్డులో గల నాగుల దేవస్థానంలో షష్టి సందర్భంగా సంతాన సుబ్రహ్మణేశ్వర స్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి వెంకటేశ్వర శర్మ తెలియజేశారు. ఉదయం 8 గంటలకు మహా గణపతి పూజ, 8.30నిలకు మహా కావడి పూజ, మహా కలశ పూజ, 8.40లకు కావడి దేవాలయ ప్రదక్షిణ జరుగుతుందన్నారు. 9 గంటలకు అష్టోత్తర శతకలశాభిషేకం, పంచామృతములు, నవధాన్యచూరణములు పండ్ల రసములుతో అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించాలని ఆయన సూచించారు.

పాడుతా హాయిగా ప్రోగ్రాం ఘనంగా నిర్వహణ



లయన్స్ క్లబ్ ఆఫ్ పల్నాడు ఆధ్వర్యంలో బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

మాచర్ల: లయన్స్ క్లబ్ ఆఫ్ పల్నాడు మాచర్ల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి వారి తిరునాళ్ల సందర్భంగా పాడుతా తీయగా కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, గవర్నర్ అడ్వైజర్ చుండూరు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మానుకొండ కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఆనందాన్ని, ఆహ్లాదకరంగా కల్పించే విదంగా పల్నాడులో పాటల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు ఈ కార్యక్రమానికి హాజరై పాడుతా హాయిగా అనే కార్యక్రమం నిర్వహించగా మొదటి బహుమతి బి కిరణ్ సింగ్, పెద్దపల్లి, రెండవ బహుమతి ఎం మాధవి, మూడవ బహుమతి మిక్కిలి మల్లేశ్వరితో పాటు పలువురికి కన్సలేషన్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కమలాసనరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ బత్తుల ఏడుకొండలు, కమిషనర్ ఈవి రమణబాబు, లయన్స్ క్లబ్ ఆఫ్ పల్నాడు మాచర్ల సభ్యులు పలువురు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం



7వ వార్డులో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి



మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి

వెల్దుర్తి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా జగనన్నే మా భవిష్యత్ మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి మండలంలోని ఉప్పలపాడులో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి గడపకు వెళ్లి వారికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత వలంటీర్లు, గృహసారథులు, మండల కో ఆర్డినేటర్లకు ఉందన్నారు. వీరందరూ గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరించడంతో పాటు ప్రతి ఇంటికి, ఫోన్‌లకు స్టిక్కర్లు అంటించారన్నారు. పథకాలు అందని వారుంటే వారికి పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఏడు రోజుల పాటు రాష్ట్రంలోని ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న చేస్తున్న పనులను తెలపాలన్నారు. కార్యక్రమంలో మేకల కోటిరెడ్డి, సింగాల మల్లిఖార్జునరావు, ఎంపీటీసి బలిగొడుగుల రాజయ్య, సర్పంచ్ మీసాల వెంకటరమణ, సచివాలయ కన్వీనర్ కర్పూరపు కోటిరెడ్డి, ఉప సర్పంచ్ పాపనాతి సత్యం, వైఎస్సార్ సీపీ నాయకులు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

మన నమ్మకం జగనన్నే

పిడుగురాళ్ల: వైఎస్సార్ సీపీ కార్యకర్తల నమ్మకం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, మార్కెట్ యార్డు చైర్మన్ కొమెర వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. 7వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, 11వ వార్డులో మార్కెట్ యార్డు చైర్మన్ కొమెర వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందిస్తున్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయా లేదా అని తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఎంతైనా ఉందన్నారు. అంతేకాకండా కార్యకర్తలతో ఎవరికైతే న్యాయం జరగలేదు అని అనుకుంటున్నారో వారందరికి కోసం : 8296082960 నంబర్‌కు ఫోన్ చేస్తే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడి వారి సమస్యలను పరిష్కరిస్తారని వారు తెలియజేశారు. 2024లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసేందుకు ప్రతి ఒక్కరం కష్టపడి పని చేయాలని వారు తెలియజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కుక్కమూడి సుందరరావు, అజ్మీర శారద, పోచమల్ల ఏడుకొండలు, మంద ప్రేమ, గంగవరపు నాని, మార్కెట్ యార్డు డైరెక్టర్ చల్లగుండ్ల స్వామి, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కందుకూరి మరియానందం, వలంటీర్లు, గృహసారథులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా జగనన్న మా నమ్మకం

దుర్గి: వైఎస్సార్ సీపీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమం మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా నిర్వహిస్తున్నారు. అడిగొప్పల దుర్గి, ధర్మవరం, కంచరగుంట, ముటుకూరు, పోలేపల్లి, ఆత్మకూరు, కోలగుట్ల, తేరాల తదితర గ్రామాల్లో గ్రామ సచివాలయ కన్వీనర్లు గృహ సారథులు, నాయకులు పాల్గొన్నారు. నాలుగేళ్ళుగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు వివరిస్తూ పార్టీ అందజేసిన స్టిక్కర్లను ఇంటి పెద్ద అనుమతితో అంటించారు. వెంకటేశ్వర్లు, ఎంపీటీసి బొంత కృష్ణ, సచివాలయ కన్వినర్లు, మాదాసు శ్రీరామమూర్తి, దానయ్య, గృహసారథులు కల్లూరి రాజేష్, మాదాసు, గోపయ్య, వేముల పున్నారావు, మాదాసు వాసు, రాంబాబు, బొంత చంద్రయ్య పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల ప్రధాత వైఎస్ జగన్

గురజాల : సంక్షేమ పథకాల ప్రధాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా కాశీబాబు అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని గాంధీనగర్‌లో నువ్వే మా భవిష్యత్తు–నువ్వే మా నమ్మకం జగన్ అన్న కార్యక్రమాన్ని నిర్వహించారు.

దళితులకు సాగు భూమిని స్వాధీనం చేయాలి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు

గురజాల : దళితులు సాగు చేస్తున్న భూమిని వారికే స్వాధీనం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండలంలోని చర్లగుడిపాడులో సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్లగుడిపాడు శివారులోని 645, 646,647 సర్వే నంబర్లులో గల ప్రభుత్వ భూమిని అనేక తరాలుగా గ్రామానికి చెందిన దళితులు సాగు చేసుకుంటూ జీవనం సాగించారని దళితులపై దౌర్జనం చేసి వారిపై పలు క్రిమినల్ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు దళితులకు సాగు భూమిని స్వాధీనం చేయాలన్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘం కార్యదర్శి అనుముల లక్ష్మీశ్వరరెడ్డి, ప్రటా ఆదాం, కె అక్కులు, పి మరియ దాసు, బి సువర్ణబాబు, పి దానమ్మ, బంగారం, చిన్న బాబు, రాణమ్మ, తదితరులున్నారు.

సూక్ష్మ పోషకాలపై అవగాహన ఉండాలి



వ్యవసాయాధికారి బ్రహ్మారెడ్డి

రెంటచింతల: పంటలను సాగుచేసేముందు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకుని సూక్ష్మ పోషకాలపై రైతులు అవగాహన కలిగి ఉండడం ఎంతో ప్రయోజనమని మండల వ్యవసాయాధికారి బోయ పాటి బ్రహ్మారెడ్డి కోరారు. సోమవారం స్థానిక రైతుభరోసా కేంద్రంలో రైతులకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సూక్ష్మ పోషకాల లోపాలు ఉన్నట్లైతే పంటల దిగుబడి పూర్తిగా తగ్గిపోతుందని హెచ్చరించారు. ఇనుము, మాంగనీసు, బోరాన్, కాపర్, జింక్, మెగ్నీషియం, క్లోరిన్, గంధకం అనే సూక్ష్మపోషకాలు, భూమిలో సమపాలలో ఉండేల చూసుకోవడానికి ఈ భూసార పరీక్షలు తప్పని సరిగా చేయించుకోవాలన్నారు.

రథోత్సవానికి విస్తృత బందోబస్తు

మాచర్ల: పల్నాడులో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి వారి తిరునాళ్లకు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గురజాల డీఎస్పీ మెహర్ జయరాం ప్రసాద్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు టౌన్ సీఐ టి బాలకృష్ణ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో ఎటువంటి ఘటనలు జరగకుండా భక్తులకు పూర్తి స్థాయిలో చెన్నకేశవుని దర్శనానికి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. సీఐలు, ఎస్ఐలు, పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నట్లు తెలిపారు. రథోత్సవాన్ని జయప్రదం చేస్తారని చెప్పారు.

నేడే జ్యోతిరావుపూలే జయంతి

మాచర్ల: పట్టణంలోని మంగళవారం ఉదయం 11గం''లకు స్వర్గీయ జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉచిత మజ్జిగ, పానకాన్ని ప్రారంభించనున్నట్లు బిసి సంక్షేమ సంఘం సభ్యులు కె మల్లిఖార్జున యాదవ్, శివగౌడ్‌లు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరు కావాలన్నారు.

ప్రజల నమ్మకం జగనన్నే

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



గడప గడపకు మన ప్రభుత్వంలో కరపత్రాన్ని లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే కాసు

దాచేపల్లి : ప్రజల నమ్మకం జగనన్న అని గురజాల శాసనసభ్యుడు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని 13వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కాసు సోమవారం చేపట్టారు. వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మాట్లాడుతూ...సంక్షేమ పథకాల అమలులో నూతన ఒరవడితో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలనా సాగిస్తున్నారని చెప్పారు. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలు చేస్తున్నామని, అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చామని ఆయన తెలిపారు. కులాలు, మతాలు, రాజకీయ పార్టీలు కూడా అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందించామని, ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాలు ఆనందంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు, వృద్ధులు, చేనేత కార్మికులు, ఆటో కార్మికులు, లాయర్లు, డ్వాక్రా మహిళలు, రైతులు ఇలా అందరికి అన్ని పథకాలు వర్తింపచేయడంతో జగన్‌పై ప్రజలకు నమ్మకం..విశ్వాసం పెరిగిందని, మళ్లీ జగనే సీఎం కావాలని ప్రజలు ఆశ పడుతున్నారని ఎమ్మెల్యే కాసు చెప్పారు.

ప్రజల హృదయాలను గెలిచిన సీఎం జగన్...

సంక్షేమ పథకాల ద్వారా ప్రజల హృదయాల్లో సీఎం జగన్ చెరగని ముద్ర వేసుకున్నారని, ప్రజల హృదయాలను గెలిచిన సీఎం జగన్ వచ్చే ఎన్నికల్లో గెలిచి సీఎం కావడం తధ్యమన్నారు. సంక్షేమంతో పాటుగా అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, నగర పంచాయతీతో పాటుగా గ్రామాల్లో కూడా పనులు చేపట్టామని ఆయన వెల్లడించారు. నారాయణపురం ఆర్అండ్‌బీ బంగ్లా నుంచి నడికుడి వార్డు సచివాలయం వరకు రూ 3.50 కోట్లతో రోడ్డు విస్తరణకు చర్యలు తీసుకున్నామని, ఆక్రమణలు తొలగింపు తుదిదశకు చేరుకుందని ఎమ్మెల్యే కాసు చెప్పారు. నగర పంచాయతీలో గుర్తించిన ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, రానున్న రోజుల్లో ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే కాసు తెలిపారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, మాజీ చైర్మన్ మునగా పున్నారావు, కౌన్సిలర్లు వందనపు వెంకట్రామయ్య, మాజీ సర్పంచ్ మందపాటి రమేష్‌రెడ్డి, వైస్ చైర్మన్లు కొమెరబత్తిన విజయ్‌కుమార్, షేక్ ఖాదర్‌భాషా, వైఎస్సార్ సీపీ పట్టణ, మండల కన్వీనర్లు షేక్ సుభానీ, కోట కృష్ణ, మాజీ కన్వీనర్ షేక్ జాకీర్‌హుస్సేన్, వాణిజ్యవిభాగం జోనల్ ఇన్‌చార్జీ మాశెట్టి బుజ్జి, మార్కెట్ యార్డు డైరెక్టర్లు మండ్లేం రామరావు, బుగ్గల జానీ, యర్రంశెట్టి సైదారావు, కౌన్సిలర్లు నాగుబండి గురువులు, దేవళ్ల లక్ష్మీప్రసన్న, చాట్ల క్రాంతికుమార్, మందపాటి వీరారెడ్డి, ఈదా వెంకటరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ రఫీ, వేల్పుల ధర్మదేవ్, మాజీ సర్పంచ్ మాశెట్టి పుల్లారావు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థ బలోపేతం చేసిన సీఎం జగన్



ఉద్యమ నేత పట్టాభి సీతారామయ్యకు నివాళులర్పిస్తున్న తహసీల్దార్ రమేష్ కుమార్

మాచర్ల రూరల్: సర్వే ఉద్యోగుల సంక్షేమం కోసం రాజీలేని పోరాటం చేసి ఉద్యోగులకు భద్రత కల్పించిన మహనీయుల సేవలు మరువరాదని తహసీల్దార్ జి రమేష్ కుమార్, సర్వే ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి జింకల ఆదినారాయణ అన్నారు. సోమవారం మండలంలోని సర్వే కార్యాలయంలో నేషనల్ సర్వే దినోత్సవం సందర్భంగా ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పట్టాభి సీతారామయ్య చిత్రపటానికి నివాళులర్పించి వారు మాట్లాడారు. చాలీ చాలని జీతాలతో కొలువు సాగిస్తున్న వీఆర్‌ఓలకు కనీస వేతనం అందించాలన్న సీతారామయ్య ఉద్యమంతో సర్వే ఉద్యోగులకు భరోసా కల్పించారన్నారు. సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రతి గ్రామానికి సర్వేయర్‌ను నియమించి సీఎం వైస్ జగన్‌మోహన్‌రెడ్డి సర్వే వ్యవస్థను మరింత బలోపేతం చేశారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కోటేశ్వరరావు, డిటి బత్తుల వాణి, ఆర్ఐ ఎన్ శ్రీనివాసరావు, సచివాలయ సర్వేయర్లు మునీనాయక్, దుర్గా, చందర్, కోటేశ్వరరావు, రాజు, ఇషానా, సంధ్యా, బాలాజి, అంజి తదితరులున్నారు.

అక్రమ చౌరబాట్లు జరిపితే చర్యలు తప్పవు

తహసీల్దార్ రమేష్ కుమార్



మాట్లాడుతున్న తహసీల్దార్ రమేష్ కుమార్, టౌన్ సీఐ టి బాలకృష్ణ, ఆర్ఐ శ్రీనివాసరావు

మాచర్ల రూరల్: శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి డిగ్రీ, జూనియర్ కళాశాల ప్రాంగణంలోని ఖాళీ స్థలాల్లోకి అధికారుల అనుమతి లేకుండా ఎవరైన అక్రమంగా చౌరబాటు చేస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ జి రమేష్ కుమార్, టౌన్ సీఐ టి బాలకృష్ణలు హెచ్చరించారు. 1970లో కాలేజీ నిర్మాణానికి 60 ఎకరాలు కేటాయించారని, అందులో 36 ఎకరాలు ప్రభుత్వ భూమి, 24 ఎకరాల పట్టా భూమిని కేటాయించి కాలేజీ నిర్మాణం జరిపారని, ఇందులో కొంత మంది తమకు రిజిస్ట్రేషన్లు ఉన్నాయని చౌరబాటు చేసుకుని ఇరు వర్గాల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయని, సంబంధిత వారు సరైన పత్రాలు తమకు అందజేస్తే విచారణ చేపట్టి వారికి తగు న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. ముస్లింలు, వేరే వర్గానికి చెందిన వారు స్థలం విషయంలో గొడవలు పడి రోడ్డు పై ధర్నాలు చేయడం చట్టరీత్యా నేరమని మీ దగ్గరున్న రికార్డులను అందజేస్తే జిల్లా సర్వేయర్‌లతో సర్వే జరిపి సంబంధించిన వారికి భూమిని అందజేస్తామన్నారు. అంతేకాని అక్రమంగా చౌరబాట్లు జరిపి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారిపైనైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ కోటేశ్వరరావు, ఆర్ఐ నిమ్మల శ్రీనివాసరావు ఉన్నారు.

ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు



చింతపల్లి గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నేతలు

కారెంపూడి: మండలంలో జగనన్నే మా భవిష్యత్..మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నాలుగో రోజు సోమవారం ఉత్సాహంగా కొనసాగింది. గ్రామ సచివాలయాల కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులు స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో ప్రణాళిక ప్రకారం గృహ పర్యటనలు చేస్తున్నారు. గత ప్రభుత్వాల కన్నా జగనన్న చేసిన ఎక్కువ మేలును వివరిస్తూ, సామాజిక వర్గాలకు, పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికి జరిగిన మేలును వివరిస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా పింఛన్లు, అమ్మ ఒడి, ఆసరా వగైరా అన్ని పథకాలు దళారుల ప్రమేయం లేకుండా నేరుగా మీకే చెందాలని కోరుకుంటే జగనన్నకు మద్దతు తెలపాలని కోరుతున్నారు. దానికి లబ్దిపొందిన అందరూ కూడా మాకు మంచే జరుగుతోందయ్యా, భవిష్యత్తులో కూడా జరగాలి, మళ్లీ మేము జగన్‌కు ఓటేస్తామని మెజార్టీ ప్రజలు భరోసా కలిస్తున్నారు. గృహసారథులిచ్చిన మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను వారు స్వీకరిస్తున్నారు. సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతూ టోల్‌ఫ్రీ నంబరుకు సైతం మిస్డ్ కాల్ కూడా ఇస్తున్నారు. మిరియాల, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఏరియాల్లో జరుగుతున్న మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి ప్రతి గడపలో ఆదరణ లభిస్తోంది. ఒప్పిచర్ల పాట్టి శ్రీరాములు కాలనీలో గ్రామ సర్పంచ్ ఇరికెదిండ్ల రమణకొండలు అలాగే గ్రామంలో మాజీ ఎంపీటీసీ ఓగూరి రామయ్యల ఆధ్వర్యంలో గడప గడపకు మా నమ్మకం నువ్వే జగన్ టీమ్‌లు పర్యటిస్తున్నాయి. చింతపల్లి గ్రామంలో నర్సరావుపేట పార్లమెంట్ జిల్లా పార్టీ కార్యదర్శి పంగులూరి చినవెంకటనర్సయ్య, గ్రామ సర్పంచ్ ఉన్నం శ్రీనివాసరావు తదితర నాయకుల సారథ్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అలాగే కారెంపూడిలో ఆదినారాయణ కాలనీ, ముస్లిమ్ మైనార్టీ ఏరియాల్లో కారెంపూడి ప్రజా ప్రతినిధులు, నాయకులు సైతం ఉత్సాహంగా ఎక్కడిక్కడ జరుగుతున్న కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. పెదకొదమగుండ్లలో అల్లు వెంకటేశ్వరరెడ్డి, మేకపోతు నారాయణరెడ్డి, మారాసు శ్రీను తదితరులు కార్యక్రమంలో పాల్గొంటున్నారు.